# దాహం

వసుంధర



సాయంత్రం అయిదుగంటలు దాటింది. ఎండతీవ్రత చాలావరకూ తగ్గింది. అప్పుడప్పుడే దుకాణాలకు రద్దీ ప్రారంభమవుతోంది. ఆ సమయంలో ఒక మహానగరంలో ఒక బిచ్చగాడికి దాహంవేసింది. ప్రొద్దుట్నించీ కాసిన ఎండ ప్రభావమేమో ఆ దాహం అతి త్వరలోనే అధికమై ఆ బిచ్చగాడు మంచినీళ్ళ అడుక్కుందుకు బయల్దేరాడు. ముందు ఒకటిరెండు కుళాయిల దగ్గర ప్రయత్నించాడు. కానీ కుళాయిలు కట్టేసి ఉన్నాయి. ఆ నగరంలో కుళాయిలు సాయంకాలం ఏడుదాటితే గానీ వదలరన్న సంగతి ఆ బిచ్చగాడికి గుర్తుకొచ్చి ఏ దుకాణంలోనైనా మంచినీళ్ళు కనిపిస్తే అడగాలనే ఉద్దేశ్యంతో బయల్దేరాడు. అలా బయల్దేరిన అతను రంగయ్యసెట్టి దుకాణం రాగానే ఆగి ఆశగా రంగయ్యవంక చూశాడు.

రంగయ్య గల్లాపెట్టిలోంచి కత్తిబయటకు తీశాడు. పక్కనే ఉన్న నిమ్మకాయను రెండుగా కోశాడు. ఇవతలి పక్కగా ఒక కూజా దానిమీద బోర్లించి ఒక గాజుగ్లాసూ ఉన్నాయి. కూజాను ఒంచి గ్లాసులో నీళ్ళు పోసుకున్నాడు రంగయ్య. ఎదురుగా ఉన్న ఉప్పు తొట్టిలోంచి కొద్దిగా ఉప్పుతీసి గ్లాసులోవేసి ఓ చెంచాతో రెండు నిముషాలసేపు కలియబెట్టి — 'దీం తస్సాదియ్యా —ఏం దాహమేస్తోందీ!' అని నెమ్మదిగా గొణుక్కుంటూ గ్లాసుని నోటిదాకా పోనిచ్చాడు.

'దాహంతో ప్రాణం పోతోంది. కాసిని మంచినీళ్ళిప్పించు నాయనా — నీకు పుణ్యముంటుంది !'

రంగయ్య ఒక్కనిముషం ఆగి నిమ్మకాయ నీళ్ళు గటగటా తాగేశాడు. అతను తాగుతున్నంతసేపూ బిచ్చగాడు ఆశగా అతనివంకే చూస్తున్నాడు కన్నార్పకుండా.

తాగడం అయిపోయినాక రంగయ్య — 'మాయాసంసారము తమ్ముడూ!' అంటూ నెమ్మదిగా సినిమాపాట పాడడం మొదలుపెట్టాడు. తనకు ఎదురుగా ఒక క్షుధార్తుడు కొన్నిగజాల దూరంలో తనవంకే చూస్తున్నాడని అతను గ్రహించినట్లు లేదు.

'కాసిని మంచినీళ్ళిప్పించు బాబూ — పుణ్యముంటుంది !'

ఈసారి రంగయ్యలో చలనం కదిలింది. 'చాల్చాల్లే మునిసిపాలిటీవాళ్ళ కుళాయిలు బోలెడుండగా మంచినీళ్ళకి నా కొట్టే కావలసి వచ్చిందా నాయనా— వెళ్ళు వెళ్ళు!' అన్నాడు.

మునిసిపాలిటీ కుళాయిల పరిస్థితిని గురించి బిచ్చగాడు రంగయ్యకు వివరించే ప్రయత్నం చేయబోయి — అంతలో రంగయ్యకు ఏదో బేరం తగలడం చూసి ఊరుకున్నాడు.

'హార్లిక్సుందా సెట్టిగారూ!'

రంగయ్య తమాషాగా నవ్వి—'మీకు తెలియందేముందండీ—స్టాకు రావడం లేదు—' అన్నాడు.

'అది సరేలేవయ్యా— ఎంతకిస్తున్నావో చెప్పు అన్నాడవతలవ్యక్తి.

'ఏమిటో ఎదవ యాపారం పంతులుగారూ—ముగమూటానికి పోతే నట్టమొస్తుంది. నిక్కచ్చిగా ఉంటే మాటొస్తుంది. ఇంతకంటే కాసింతపొలం కొను

క్కువ వ్యవసాయం చేస్తే బాగుంటుందని పిస్తుందండీ!' అన్నాడు రంగయ్య.

పంతులుగారు చిరాగ్గా ముఖం పెట్టాడు— 'సరే—ఇదెప్పుడూ పాడేపాటే గానీ—ఎంత కిచ్చేదీ చెప్పు. అవతల జబ్బు మనిషింట్లో ఉన్నాక ఎంతయితే మాత్రం కొనక తప్పుతుందీ !'

రంగయ్య ముఖం గంభీరంగా మారి పోయింది. నాకు బ్లాకు మార్కెటంటే పరమ అసయ్యం పంతులుగారూ—అయితే ఏం లాభం? ఊళ్లో జబ్బుమనుషులున్నారు—మరో దారిలేదు—అని మీలాంటోళ్లకోసమని బ్లాకులో నేను హార్లిక్సు సీసాలు కొని అమ్ముతున్నాను కొన్న ధరకే ఇవ్వలేను కాబట్టి ఓపావలా లాభమేసుకుంటున్నాను. కానీ మీకేమో కంట్రోలు ధరకే దొరకాలని ఉంటుంది. దానికీ దీనికీ లంగరందదు. మయాన బ్లాకుమార్కెటు చేస్తున్నానని నాకు పేరుస్తోంది' అంటూ నిట్టూర్చాడు.

పంతులుగారు రంగయ్య ఇంకా మాట్లాడేలా ఉన్నారని గ్రహించి మౌనం వహించాడు. 'ఏడు రూపాయలకు కొన్నా బాబూ ఆపైన మీ చిత్తం. అయినా ఒక సీసాయే ఉందేమోనని నా అనుమానం— చూస్తా ముండండి' అంటూ లేవబోయాడు రంగయ్య.

సీసాధర ఏడుంబావలా అని పంతులుగారికి అర్థమయింది తను బేర్మానికి దిగితే సెట్టి లోపలికివెళ్ళిచూసి—లేదంటాడు. ఒకసారి లేదన్నాడంటే తర్వాత తను ఎంతిస్తానన్నా—సరుకులేదన్న తన మాటమీదనే నిలబడతాడు· అవసరం తనది—తప్పుతుందా?

'మరీ అన్యాయంగా ఉంది సెట్టీ— హార్లిక్సు సీసా ఏడుంపావలా ఏమిటి ?' అంటూ పదిరూపాయల నోటందించాడు.

'అదే నాకూ బాధగా ఉంది బాబూ— ఎక్కడి పావలెక్కువ ఆరు—ఎక్కడ ఏడు రూపాయలు? కొనడానికి నాకే ఉసూరుమంది. అయితే ఏం చేస్తాం బాబూ అవసరం మంది—లేదంటే అదీ దొరకదు' అంటూ నోటు గల్లాపెట్టెలోపడేసి రెండు ముప్పావలా పంతులుగారికి ఇచ్చాడు. 'నా మతి మండ—డబ్బు తీసేసుకుంటున్నా గానీ—ఇంతకీ సీసా ఉందో లేదో చూశానేకాదు!' అంటూ లేచి లోపలికివెళ్లి మరో నిముషంలోనే ఓ సీసాతో వచ్చాడు— 'అదృష్టమంటే మీదండీ పంతులుగారూ—సరిగ్గా ఒకే క్క సీసా ఉంది!' అంటూ ఆయనకాసీసా అందించాడు. తీసుకుని ఆయన వెళ్లిపోయాడు.

'కుళాయిలు కట్టేశారు చాలా దాహంగా ఉంది—కొంచెం మంచి నీళ్ళిప్పించండి బాబూ పుణ్యముంటుంది!' మళ్ళీ బిచ్చగాడి కంఠస్వరం.

రంగయ్య చిరాగ్గా బిచ్చగాడివంక చూశాడు· గ్లాసు నందుకుని దాంట్లోకి కూజాలోంచి నీళ్లు ఒంపుకున్నాడు. ఆశగా చూస్తున్న బిచ్చగాడికేసి మళ్లీచూసి గటగటా మంచినీళ్లు తాగేశాడు

'బాబూ—దాహం!'

'ఛా — పొమ్మంటూంటే నీక్కాదూ— మరెక్కడైనా అడుగు—' అంటూ కసిరాడు రంగయ్య రంగయ్య కంఠంలోని దృఢత్వాన్ని గ్రహించిన బిచ్చగాడు నిరాశగా ముందడుగు వేశాడు.

కానీ రంగయ్యకు ఇంకా దాహం తీరి నట్లులేదు· మరోగ్లాసు మంచినీళ్లు తాగి 'అబ్బా— ఎంత దాహంగా ఉందీ!' అనుకున్నాడు· అతని దాహం ఇంకా తీరలేదు పొట్ట బరువెక్కింది. మంచినీళ్లతో బరువెక్కిన కడుపువంక, నీళ్ల కూజావంక నిస్సహాయంగా చూశాడు రంగయ్య· దాహం తీరని రంగయ్య!

అయినా రంగయ్యదాహం మంచినీళ్లతో ఎలా తీరుతుంది? ఇంకా ప్రజోపకారార్థం కొన్న బోలెడు హార్లిక్సు సీసాలు లోపల మూలుగుతున్నాయి· అవన్నీ ఏడుంబావలాచేసి అమ్మగలడా? ఈ లోగా అన్నీ కంట్రోలు ధరకు దొరగడం ప్రారంభిస్తే ఎంత నష్టం? రావలసిన లాభంకంటే తక్కువ లాభం రావడం—రంగయ్య దృష్టిలో నష్టానికి అర్థం! తన దాహం తీరేది కాదని తెలియని రంగయ్య ప్రయత్నించి మరో గ్లాసు మంచినీళ్లు తాగాడు

బిచ్చగాడు నిరాశగా ముందుకు నడుచుకుంటూ పోతున్నాడు— అతని దాహం— ధరల్లా పెరిగిపోతోంది. ఆ బాధకు అతను తట్టుకోలేక పోతున్నాడు· అయినా తనబాధ తీర్చేవారు దొరక్కపోతారా అనే ఆశ అతన్ని ముందుకు నడిపిస్తోంది. పెద్ద ఇళ్లున్న వీధికంటే చిన్న ఇళ్లున్న వీధి మంచిదనే ఉద్దేశ్యంతో బిచ్చగాడు కనిపించిన మరో వీధిలోకి మళ్ళాడు. తలుపులు బార్లా తెరిచివున్న ఓ ఇంటిముందు ఆగి— 'అమ్మా — దాహం తల్లీ !' అన్నాడు.

అనుకోకుండా లోపల్నుంచి సమాధానం వచ్చింది. మాటకొంచెం ముద్దగా ఉంది. 'రా తమ్ముడూ — దాహం తీర్చుకొందువు గాని !' అంది ఓ మగకంఠం

బిచ్చగాడు ఒక్క క్షణం తటపటాయించాడు· లోపలున్నాయన ఎవరను కున్నాడో ఏమో — లేకుంటే తమ్ముడూ అని ఎందుకు పిలుస్తాడు? తీరా లోపలికి వెడితే నాలుగు తని మెడపట్టి గెంటేస్తా డేమో! అనిపి[illegible]. లోపలికి వెడితే [illegible] రేమో కూడాను!

ఇన్ని ఆలోచనల బిచ్చగాడి విపరీతమైన దాహం జయించింది. ఏమయితే అయిందని ధైర్యంగా ఇంట్లో ప్రవేశించాడు.

ముందుగది [illegible]గా ఉంది [illegible] ఎవరూ లేరు. లోపలికి వెళ్లడానికి తలుపు తీసి ఉంది· నెమ్మది నెమ్మదిగా అడుగులు వేస్తూ బిచ్చగాడు ఆ గదిలో ప్రవేశించాడు.

'వస్తున్నావా—రా తమ్ముడూ— [illegible] ఇదిగో — అందుకో తీర్థం !' అంటూ ముద్దగా మాట్లాడుతున్న ఓ యువకుడు నవ్వుతూ బిచ్చగాడికి ఓ చిన్న అందమైన నగిషీలు చెక్కి ఉన్న గ్లాసు అందించాడు· గదిలో మరెవ్వరూ లేరుగానీ — ఆ గదిని ఆనుకుని మరోచిన్న గది ఉంది.

బిచ్చగాడు తెల్లబోయాడు అతని చేతులు వణికాయి· ఎదురుగా ఉన్న యువకుడు బాగా తాగి ఉన్నాడని అతను గ్రహించాడు· తన చేతిలోఉన్న గ్లాసులోని ద్రవం ఏదో హైక్లాసు సారా అయి ఉంటుందని ఊహించాడతను.

'తాగు తమ్ముడూ—దాహంగా ఉంది న్నావుగా —తాగుమరీ !' ఆ యువకుడు బిచ్చగాణ్ణి సమీపించాడు· బిచ్చగాడు కంగారుగా వణుకుతూ — 'నాకు మంచినీళ్లు కావాలిబాబూ — దీంతో నా దాహం తీరదు· నాకు మంచినీళ్లు కావాలి !' అన్నాడు·

గది అదిరిపోయేలా నవ్వాడా యువకుడు—'ఛ ఛ—మంచినీళ్లా ? అవి మనుషులకోసం కాదు — గడ్డి తినే పశువులు తాగడంకోసం పుట్టాయి—అసలైన మని

# ఆంధ్రసచిత్రవారపత్రిక

## 1969 దీపావళి కథల పోటీ

ఎప్పటివలెనే ఈ సంవత్సరం కూడా 'ఆంధ్రసచిత్ర వారపత్రిక దీపావళి కథల పోటీ' నిర్వహించబోతున్నదని తెలపటానికి సంతోషిస్తున్నాము రచయితలందరూ ఎప్పటి వలెనే మాతో సహకరించి ఈ పోటీని జయప్రదం చేస్తారని ఆశిస్తున్నాము.

## మొదటి బహుమతి రు. 2300

## రెండవ బహుమతి రు. 1600

## మూడవ బహుమతి రు. 550

### నిబంధనలు

1 కథలు ఇంతకుముందు అచ్చుఅవని స్వంత రచనలై ఉండాలి ప్రతి కథతోనూ రచయిత అది తన స్వంత రచనేనని, దేనికి అనువాదంకానీ, అనుసరణకానీ కాదని హామీగా రాసి పంపాలి ఈ హామీలు వేరేకాగితం మీద కాకుండా కథ వ్రాతప్రతి మీదనే రాసి ఉండాలి

2 కథలు తెలుగువారి జీవితానికి సంబంధించి ఉండాలి

3 వ్రాతప్రతి మీద "దీపావళి కథల పోటీకి" అని స్పష్టంగా రాయాలి కాగితానికి ఒక వైపు మాత్రమే సిరాతో రాయాలి. రచయితపేరు, పూర్తి చిరునామా కూడా వ్రాతప్రతి మీద స్పష్టంగా రాయాలి రచనలు 12 అరఠావు (ఎక్సర్సయిజు నోట్‌బుక్ పేజీకి రెండు రెట్లు) పేజీలకు మించరాదు

4 కవరుమీద "దీపావళి కథల పోటీకి" అని స్పష్టంగా రాయాలి. పోటీకి రచనలు 'సంపాదకుడు, ఆంధ్రసచిత్ర వారపత్రిక, 7, తంబుచెట్టిస్ట్రీట్, మద్రాసు—1'కి పంపాలి.

5 పోటీ గడువు తేదీ 30—8—69 ఆ తర్వాత మా కార్యాలయానికి చేరిన కథలని మామూలుగా ప్రచురణకి పరిశీలిస్తాము.

6 పోటీలో బహుమతి పొందిన కథలని 'దీపావళి ప్రత్యేక సంచికగా' వెలువడే 7—11—69 తేదీ కల ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురిస్తాము.

7 పోటీ తుది నిర్ణయం ఆంధ్రసచిత్ర వారపత్రిక సంపాదకుడిదే ఈ విషయమై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలూ జరపడానికి వీలులేదు.

8. వ్రాతప్రతులని ఎటువంటి సందర్భంలోనూ తిప్పి పంపడానికి సాధ్యం కాదు పోటీలో పాల్గొనేవారు తమ రచనలతో తపాలా బిళ్ళలు అతికించిన స్వంత చిరునామాకల కవర్లు పంపనవసరం లేదు.

9 పోటీలో బహుమతి పొందక మామూలుగా ప్రచురణకి స్వీకరించిన కథల రచయితలకి ఆ విషయం ప్రచురించే ముందు తెలుపుతాము.



పికి—ఇదే కావాలి. గాలి లేకుండా బ్రతకొచ్చు కానీ ఇది లేకపోతే బ్రతకలేము. ఒక్కసారి తాగావంటే నువ్వు వదలవు— అబ్బా — అబ్దుల్—దాహం — దాహం!' అంటూ కేకలేశాడా యువకుడు.

ఆ గదిని ఆనుకున్న మరో చిన్న గది లోంచి అబ్దుల్ వచ్చాడు వస్తూనే అక్కడే ఉన్న చిన్న అలమారా తెరిచి ఓ పెద్ద సీసాను బయటకు తీశాడు.

బిచ్చగాడు గదంతా పరిశీలనగా చూస్తున్నాడు ఎక్కడైనా మంచినీళ్ళు కూజా గానీ ఏదైనా కనిపిస్తుం దేమోనని ఇంతలోనే అబ్దుల్ హుంకరించాడు 'ఏమిట్రా — ఆ దొంగచూపులూ — బద్మాష్— త్వరగా బయటికి పో!'

ఆ వాతావరణానికి ఇందాక ట్నుంచి బెదురుగా ఉన్న బిచ్చగాడు తన చేతిలోని గ్లాసును క్రిందపెట్టేసి — తొందరగా బయటకు వెళ్ళిపోయాడు.

'తొందరగా—దాహం అబ్దుల్!'

అబ్దుల్ అందించిన ద్రవాన్ని ఆనందంగా ఆస్వాదిస్తున్నాడా యువకుడు ఆ ద్రవం తన దాహాన్ని పెంచడం తప్పితే తగ్గించ లేదని అతనికి తెలియదు తెలుసుకోలేడు కూడా వ్యసనమే ఒక దాహం. ఆ దాహం తీర్చేది మృత్యువుమాత్రమే తను తన దురలవాటని వదిలితేగానీ తనదాహం తీర దని ఆ యువకుడికి తెలియదు తెలియ జెప్పినా వినిపించుకోడు

బిచ్చగాడికి దాహం దంచేస్తోంది. ప్రాణం పోతుందేమో ననిపిస్తోంది కూడా. అడుగు తీసి అడుగువేయడం కష్టం గా వుంది. అయినా అలాగే ముందడుగువేస్తూ హేయమైన వృత్తికి దిగిన తన్ను తనే నిందించుకున్నాడు

ఆఖరికి ఒక యింటిముందుకు వచ్చే సరికి ఇక ముందుకు ఒక్క అడుగు కూడా వేయాలేననిపించింది బిచ్చగాడికి. నెమ్మదిగా ఆ ఇంటి అరుగుమీద కూర్చుని అలా అలా గోడవారకూ జరిగి సొమ్మసిలి నట్లుగా పడిపోయాడు.

ప్రాణంపోయేలా ఉందిగానీ ప్రాణంపోదు. ఆ బాధ అనుభవించేవాడికేగానీ అర్థం కాదు.

'ఛ! ఇంకా చీకటైనా పడిందో లేదో— ఏమిటది!' ఎవరో స్త్రీ మధురంగా మందలిస్తోంది బిచ్చగాడు ఉలిక్కిపడ్డాడు.

ఆ మాటలు నెమ్మదిగా గోడకవతలగా ఇంటిలోపల్నుంచి వస్తున్నాయి.

'దాహం— రాణీ — దాహం!' పురుష కంఠం.

వాలాగే లోపలకూడా ఎవడో దాహంలో బాధపడుతున్నాడు కాబోలు అనుకొన్నాడు

'ఇదిగో మంచినీళ్లు!' స్త్రీ కంఠం కొంటెగా నవ్వుతోంది

'చాల్లే సరసానికి సంతోషించాం— దాహమంటే వెధవ మంచినీళ్లిస్తావా?'

ఏ మంచినీళ్ల కోసమైతే తన ప్రాణం హతహలాడిపోతోందో వాటిని వెధవ మంచినీళ్లని తిట్టినందుకు బిచ్చగాడికి కోపమూ, బాధా, అసూయా కలిగింది కోపం వాటిని తిట్టినందుకు, బాధ అవి తనకు లేవే అనీ, అసూయ తనకు అవసరమైనవి వాడికి వద్దన్నా దొరుకుతున్నాయి గదా అనీ ఇంతకీ ఆయన తాగేదేమిటో? సారాయా?

'మరి!' కొంటెగా నవ్వుతోంది ఆమె

'అధరామృతం కావాలి!'

కిలకిలమని నవ్వు వినిపించింది. కొద్ది క్షణాలు నిశ్శబ్దం.

'రాణీ— రాణీ — నువ్వు చాలా అందగత్తెవు!'

'అది ఈవేళ గ్రహించేరా?'

'లేదు — ఎప్పుడో గ్రహించేను!'

'ఏం లాభం — పెళ్లయిన వాళ్లకు లైసెన్సు లేదు మరి నే వస్తాను!'

సంభాషణ బిచ్చగాడికి అంత స్పష్టంగా వినిపించడంలేదు. అందులోనూ అతనికి ఆభాష అట్టే అర్థంకాక వినడానికి అంత ఉత్సాహ కరంగానూ లేదు ఇప్పుడిప్పుడే అతనికి దాహంతోపాటు ఆకలి కూడా ప్రారంభమయింది.

'ఎందుకు వెళ్లిపోవడంరాణీ! మా ఆవిడ వచ్చేదాకా మనమిక్కడే హాయిగా గడపవచ్చు—'

'తర్వాతయినా వెళ్లిపోవలసిన దాన్నేగా?'

'అప్పుడు నేనే నీ దగ్గరకు వస్తాను!'

'ఎంతమంచి వారండీ మీరు —'

'అది మంచితనంకాదు రాణీ — స్వార్థం! మండుటెండలో విపరీతమైన దాహంతో బాధపడుతూ తిరిగే నాపాలిటి చల్లని జలాశయానివి నువ్వు. అందుకే—'

'కవిత్వం చాలా బాగుంది చాలా కష్ట


AG.33 TL

# నొప్పిని అతిశీఘ్రంగా తొలగించడానికి 'ఆస్ప్రో' మాత్రమే మైక్రోఫైన్డ్ చేయబడినది






వీటికోసం క్రొత్త మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో'ను వాడండి. నొప్పి • తల నొప్పి • ఒళ్ళు నొప్పి • ఫ్లూ • జ్వరముతో కూడిన జలుబు • కీళ్ళ నొప్పి • గొంతుక నొప్పి • పంటి పోటు

మోతాదు: పెద్దవారికి: రెండు బిళ్ళలు. అవసరమైతే మళ్ళీ వేసుకోండి. పిల్లలకు: ఒక బిళ్ళ, లేక డాక్టర్ సలహా ప్రకారము వేసుకొనవలెను.

క్రొత్త మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' నొప్పిని నివారించుటకు, ఇప్పుడు మీకు లభించే వాటిలో అతి ఆధునికమైన సాధనము.

**క్రొత్త మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' అతి శీఘ్రంగా నొప్పిని తొలగించును**

నికోలస్ (N) తయారు

# దాహం

వడిపోయారు. ఈ మంచినీళ్ళు తాగండి ముందుమీరు -' ఆకంఠంలో చిలిపితనం.

'నీకు తెలియదా రాణీ — వాటితో నా దాహం తీరదని !'

ఇంక బిచ్చగాడిలో ఓర్పు నశించింది. మంచినీళ్ళ పేరెత్తితే అతనికి వెర్రెత్తిపోతోంది దాహంతో ప్రాణంపోయేలా ఉందేమో — ఏమనుకుంటే అయిందని లేచి నుంచుని శక్తినంతా కూడగట్టుకుని— 'నా దాహం తీరుతుంది అవి నాకివ్వండి దాహంతో చస్తున్నాను' అని అరిచాడు

లోపల సంభాషణ ఆగిపోయింది ఏవో చిన్న చిన్న గుసగుసలా వినిపించిన అనంతరం కొన్నిక్షణాలు నిశ్శబ్దం తర్వాత గిధితలుపు తెరుచుకుని ఓ ముప్పైఏళ్ళ వ్యక్తి అరుగుమీదకువచ్చి — 'ఎవరది ?' అన్నాడు

'దాహంతో ప్రాణంపోతోంది కాసిని మంచినీళ్ళిప్పించి పుణ్యం కట్టుకో బాబూ !' అన్నాడు బిచ్చగాడు. దీనంగా వాడికి ఏడుపుకూడా వస్తోంది.

ఆ వ్యక్తి బిచ్చగాడివంక అసహ్యంగా చూశాడు. అంతలోనే ఆ అసహ్యం కోపంగా మారిపోయింది. 'మా యింటి అరుగుమీద నీకేంపనిరా దొంగరాస్కెల్ ! మంచినీళ్ళ వంకపెట్టి లోపల మాటలూ అవీ వింటూ సమయంచూసి లోపలికొచ్చి అందినదెగరేసుకు పోదామనేగా నీ ఎత్తు — వెళ్ళు వెళ్ళు !' అన్నాడు.

అయినా బిచ్చగాడి ఆశ తీరక—'దాహం బాబయ్యా !' అన్నాడు మరోసారి.

'ముష్టి వెధవలకూడా దాహమే !' తన భాషలో దాహాన్ని తల్చుకుంటూ అతను బిచ్చగాణ్ణి బయటకు గెంటేసి లోపలకువెళ్ళి తలుపేసుకున్నాడు.

అవునుమరి —అతనిదాహం అతనిది — తీరేదాకా స్థిమితం ఉండదు తీరేక తీరినట్లుండదు పరస్త్రీ వాంఛాదాహం. ఒక స్త్రీతో తనివి తీరుతుందా ? అంతు తెలియని తన దాహాన్నే తీర్చుకోలేని అతను ఇతరుల దాహాన్నిమాత్రం ఏం తీర్చగలడు ?

బిచ్చగాడిని నీరసమూ, నిస్త్రాణా ఆవహించాయి. ఇంత విశాలమైన నగరంలో తనకు గుక్కెడు నీళ్ళు కరువయ్యాయి. గాలీ, నీరూ, భూమీ, భగవంతుడు మనుషులందరికీ సమంగా పంచుకోమని ఇచ్చాడు. భూమి ఎలాగూ కొందరికే దక్కింది. ఇప్పుడు నీరుకూడా అందరికీ లేదు. (ఈ విషయం నగరాలకు మాత్రమే వర్తిస్తుందేమో ) ఇంకా కొన్నాళ్ళుపోతే గాలికికూడా ముష్టెత్తవలసి వస్తుందేమో ?

బిచ్చగాడు రెండిళ్ళు నడిచి — ఓ ఇంటి గుమ్మందగ్గర చతికిలబడిపోయి ఆఖరి ప్రయత్నంగా — 'అమ్మా ! అన్నపూర్ణమ్మ తల్లీ ! కాసిని మంచినీళ్ళు ఇప్పించు — దాహంతో ప్రాణం పోతోంది !' అంటూ అరిచేడు.

అది ఆక్రందన !

మింగడానికి వచ్చే పామును చూసినప్పుడు పక్షి పిల్లలుచేసే ఆక్రందన ! చుట్టూ మంటలు అలముకుంటే వెలికి రాలేక నిస్సహాయుడై మనిషి చేసే ఆక్రందన ! !

గుక్కెడు మంచినీళ్ళకోసం ఒక బిచ్చగాడి ఆక్రందన ! ! !

సొమ్మసిలి కూర్చుండిపోయిన బిచ్చగాడి కళ్ళు గుమ్మంలోకి నిశితంగా చూస్తూనే ఉన్నాయి. మనస్సు ఆశపెడుతూనే ఉంది.

చేతిలో మంచినీటి చెంబుతో ప్రత్యక్షమైన స్త్రీనిచూసి—'వెయ్యేళ్ళు సుఖంగా జీవించు తల్లీ !' అంటూ మనస్సులోనే దీవించి దోసిలిపట్టాడు అతను.

దోసిలిలో పడుతున్నవి మంచినీళ్ళు కాదు - అమృతబిందువులు — ఆత్రుతగా ఆ చెంబెడు మంచినీళ్ళూ తాగి—'పోతున్న ప్రాణాన్ని ఆపేవు తల్లీ ! నీ ఇంట కలకాలం సిరి నిలుస్తుంది !' అన్నాడు.

ఆవిడ జాలిగా అతనివంక చూసి — 'మంచి నీళ్ళకేముంది నాయనా — పాపం, బాగా ఆకలితో ఉన్నట్లున్నావు కొద్దిగా చద్దిఉంది పట్టుకుపోయి తిందువుగాని !' అంటూ లోపలికి వెళ్ళింది

ఆ క్షణంలో బిచ్చగాడి ఆనందం వర్ణనాతీతం. తనకోసం భగవంతుడుపంపించిన దేవతాస్త్రీ అయివుండాలి ఆమె ? లేకపోతే తనకోసం ఆమాత్రం దయను దాచి ఉంచిన మనిషి ప్రపంచంలో ఉంటుందా?

చిన్న ఆకులో ఆవిడ ఇచ్చిన అన్నం తీసుకుని హుషారుగా ముందుకి నడుస్తున్నాడు బిచ్చగాడు. కొంతదూరం నడిచి ఒక వీధి కుళాయిదగ్గర ఆగాడు. కుళాయి వస్తోంది. అన్నం తినేసి—మంచినీళ్ళు తాగి — ఆ కుళాయిపక్కనే ఓ గుడ్డ పరుచుకుని పడుకున్నాడు బిచ్చగాడు అతనికి కొద్దిసేపట్లోనే నిద్రపట్టేసింది.

అతని ఆకలి తీరింది. అతని దాహం తీరింది. ఇప్పుడతనికి తృప్తిగా ఉంది.

కానీ మంచినీళ్ళతో దాహం తీరక,తృప్తిలేక, నిద్రరాక అవస్థపడుతున్న అనేక మందితో ఆరోజు బిచ్చగాడికి పరిచయమైన వ్యక్తులు ముగ్గురున్నారు.

